క్లుప్తంగా

ప్రభుత్వ పథకాలతో రైతులకు ఆపన్నహస్తం

చీరాల టౌన్: పథకాలతో అన్నదాతలకు అండగా నిలవడంతో పాటుగా ప్రభుత్వం ఆపన్న హస్తం అందిస్తున్నదని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కె.రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కావూరివారిపాలెం గ్రామంలోని నక్కలవారిపాలెంలో స్ప్రింక్లర్ల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల పంట భూములను ఆర్‌బీకే, వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈసందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అన్నదాతలకు మరింత మేలు చేకూరేలా సబ్సిడీ పథకాలు, గిట్టుబాటు ధరలు, అందుబాటులో అన్ని రకాల ఎరువులు, పురుగు మందులు అందిస్తుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా వ్యవసాయం చేసే రైతులకు 5 ఎకరాల్లోపు ఉన్న రైతులకు 90 శాతం సబ్సిడీ, ఐదెకరాల కంటే ఎక్కువ పొలం ఉన్న వారికి 70 శాతం సబ్సిడీ అందిస్తుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ రాయితీ పరికరాలు కావాల్సిన వారు రైతు భరోసా కేంద్రాల్లో పట్టాదారు పాసుపుస్తకం, 1-బీ, తదితర దరఖాస్తులు అందించాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది, రైతులు ఉన్నారు.

బొగ్గులకొండ పీఠాధిపతి అస్తమయం

బల్లికురవ: మండలంలోని కూకట్లపల్లి గ్రామ సమీపంలోని బొగ్గులకొండ కైలాసాశ్రమ పీఠాధిపతి సూర్యప్రకాశనంద శ్రీపార్వతీదేవి యోగీశ్వర సరస్వతిస్వామి మంగళవారం ఉదయం అనారోగ్యంతో చనిపోయారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి సమీపంలోని దమ్మాలపాడు గ్రామానికి చెందిన స్వామిజీ ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు యజ్ఞాలు, యాగాలు చెయ్యాలన్న సంకల్పంతో 1985లో బొగ్గులకొండ ప్రాంతానికి వచ్చారు. సుమారు 3 ఎకరాల స్థలం సేకరణ తో భక్తుల సహకారంతో కామాక్షి అమ్మవారి ఏకాంబేశ్వరుడి ఆలయం నిర్మించి ప్రతిష్ఠించారు. దిగంబర స్వామిగా రెండు తెలుగు రాష్ట్రాలోని భక్తులకు స్వామిజీపై అపారమైన నమ్మకం ఉండేది.



సంతమాగులూరులో మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



చీరాలలో మందులు అందజేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

ప్రతి ఒక్కరి ఆరోగ్యం.. ప్రభుత్వం బాధ్యత

- వైద్య శిబిరాల్లో మందులు పంపిణీ
- పాల్గొన్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య, ఇన్‌చార్జి వెంకటేష్

బల్లికురవ/అద్దంకి రూరల్/జే.పంగులూరు: సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారని ఏపీ శాప్ నెట్ చైర్మన్, అద్దంకి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. మండల పరిధిలోని కొండమంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కృష్ణచైతన్య మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఆశయంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర అభివృద్ధే ధేయంగా విద్య, వ్యవసాయం, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఈశిబిరంలో 503 మందికి వైద్య సేవలు అందించామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా నాయకుడు జంపాని రవి, మండల కన్వీనర్ యత్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకటసుబ్బారావు, సర్పంచ్ చొప్పరపు ప్రభాకర్, ఎంపీటీసీ సభ్యుడు ఎస్ సుప్రియా రాంబాబు, సొసైటీ అధ్యక్షుడు వెంకన్నబాబు, నాయకులు గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ సంతమాగులూరు మండలంలోని కుందుర్తి గ్రామ సచివాలయ పరిధిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో కృష్ణ చైతన్య పాల్గొని మాట్లాడారు.

■ బల్లికురవ మండలలం వెలమవారిపాలెం గ్రామంలో జరిగిన క్యాంపులో జేసీఎస్ అధ్యక్షుడు టి.నరేష్ 331 మందికి మందులు పంపిణీ చేశారు. ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, వైద్యాధికారులు భారతి, మమత, పవన్, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో కార్పొరేట్ వైద్యం..

చీరాల టౌన్/వేటపాలెం: పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ కొనియాడారు. మంగళవారం మండలంలోని గాంధీనగర్ గ్రామ పంచాయతీలోని సచివాలయం పరిధిలో ఉన్న ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈశిబిరంలో వైద్య బృందంతో 390 మందికి వైద్య సేవలు, రక్త పరీక్షలు చేసి వ్యాధినిర్ధారణ, ఈసీజీతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలానే మున్సిపాలిటీలోని పాపరాజుతోట పీహెచ్‌సీ పరిధిలోని పేరాల ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్లో శిబిరానికి ఆయన హాజరై మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయలేదన్నారు. రాష్ట్రాభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అందరూ ఆరోగ్యంగా ఉంచేలా ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కోట్లాది మంది ప్రజలకు వైద్య సేవలందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. ఏఆర్ఎం హైస్కూల్లో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కమిషనర్ రామచంద్రారెడ్డి, డీఈ ఐసయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు మల్లెల లలిత, కంపా అరుణ్, యాతం జ్యోతి, నాయకులు యాతం మేరిబాబు, మహమూద్, సచివాలయాల సిబ్బంది ఉన్నారు. అలానే గాంధీనగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ, రూరల్ పార్టీ అధ్యక్షుడు అంకాళరెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ కె.రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బుర్ల సాంబశివరావు, నాయకులు బి.శివపార్వతి, లీలాధర్, కృష్ణమోహన్, మురళీ, రాము, చంద్రశేఖర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

■ వేటపాలెం మండలం దేశాయిపేట-1, పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై పరిశీలించారు. శిబిరానికి వచ్చిన రోగులను వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రూతమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, జేసీఎస్ మండల ఇంచార్జి లేళ్ల శ్రీధర్, దంతం హనుమంతు, కట్టా గంగయ్య, కట్టా జార్జ్ సామ్యేలు, అందే కృష్ణ, ఖాదర్, పృథ్వీ చంద్ర మోహన్, ఆవుల అశోక్, జిడుగు మస్తాన్ రావు, పృథ్వీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

252 మంది వైద్య పరీక్షలు..

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని ఇంకొల్లు-4 సచివాలయ వద్ద జేఏఎస్ స్థానిక జెడ్పీఉన్నత పాఠశాలలో సర్పంచ్ యేజర్ల ప్రసన్న ప్రారంభించారు. శిబిరాన్ని మండల ప్రత్యేకాధికారి రమేష్ బాబు, ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, ఈఓఆర్డీ శ్రీనివాస్‌లు పర్యవేక్షించారు. వైద్యాధికారులు డాక్టర్ సజన్ విజయన్, డాక్టర్ ఎస్ లిఖిత్, డాక్టర్ సాంబశివ, డాక్టర్ ఎమీమా, డాక్టర్ ఎస్ సుధాకర్‌లు వైద్య శిబిరంలో 252 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ ఎస్ రాజు, ఎంపీహెచ్‌ఎస్ కొండమ్మ, కార్యదర్శి మోహనరావు, సిబ్బంది పాల్గొన్నారు.



వెలమవారిపాలెంలో కిట్ పంపిణీ చేస్తున్న నరేష్



ఇంకొల్లులో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ప్రకృతి వ్యవసాయంతో పర్యావరణానికి రక్షణ



కషాయం తయారు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని వంకాయలపాడు యూనిట్ అంకిరెడ్డిపాలెంలో రైతు శ్రీనివాసరెడ్డి మిరపకు సోకిన తలమాడు తెగులును ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గమనించి ప్రకృతి వ్యవసాయంలో నివారించే విధానాన్ని తెలియజేశారు. యూనిట్ ఇన్‌చార్జ్ బలగాని వెంకటస్వామి రైతుకు కలబంద, సీతాఫలం ఆకులతో కషాయం తయారు చేసి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవిధంగా కషాయం తయారు చేసుకోవటం వలన ఖర్చులు తగ్గి ఆరోగ్యకరమైన పంట పండించవచ్చన్నారు. అధిక ఆదాయంతో పాటు భూమి సారవంతంగా తయారవుతుందని, రైతులందరూ ప్రకృతి వ్యవసాయం మీద దృష్టి పెట్టాలని వివరించారు. కార్యక్రమంలో ఎంటీ అప్పారావు, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందనలు



విద్యార్థిని, అధ్యాపకులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

అద్దంకి రూరల్: ఇటీవల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నిర్వహించిన డిగ్రీ రెండో సెమిస్టర్ ఫలితాల్లో యూనివర్సిటీ ఫస్ట్ సాధించిన విద్యార్థిని కొండూరు పూజితను కట్టా రామకోటేశ్వరరావు కళాశాల ప్రిన్సిపల్ వీ. మోహన్‌రావు మంగళవారం అభినందించారు. బీజెడ్‌సీలో గ్రూపులో జువాలజీలో 75కు 75 మార్కులు, బోటనీలో 75కు 73 మార్కులు సాధించటంతో అధ్యాపకులు బీ. అశోక్ కుమార్, డీ.రాజశేఖర్, హనుమంతరాజు, షేక్ మస్తాన్‌వలిలను సన్మానించారు.

వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం తథ్యం

- 'ఏపీకి జగనే ఎందుకు కావాలి ?' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

మేదరమెట్ల: రానున్న ఎన్నికల్లో మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని.. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ చేసిన సంక్షేమ పథకాలను వివరించాలని శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' అనే కార్యక్రమంలో చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేయాలన్నారు. ప్రతి కార్యకర్తతో పాటు గృహసారథులు ఇంటింటికీ వెళ్లి తమ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన తీరు గురించి గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీల అమలు గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. నాలుగేళ్ల నుంచి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సాధినేని ప్రసన్న కుమారి, వైస్ ఎంపీపీ గోనుగుంట్ల నరేష్‌కుమార్, మండల కన్వీనర్ రావి శ్రీధర్, సర్పంచ్‌లు బొనిగల ఎలీశమ్మ, జంపు హరిబాబు, నాగరాజు, జజ్జర ఆనందరావు, జువ్విరాము, తదితరులు పాల్గొన్నారు.

ఆటో, బైక్ ఢీ-ఇద్దరికి గాయాలు

మార్టూరు: బైకును ఆటో ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు మైనర్లు గాయపడ్డారు. ఈ ఘటన మండలంలోని వలపర్ల గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన మూకిరి దయాకర్, సుదర్శన్‌లు ద్విచక్ర వాహనంపై వాటర్ క్యాన్ తీసుకొని సినిమా హాల్ సెంటర్లో రోడ్డుపై వెళ్తున్నారు. ఈ క్రమంలో గరటయ్య కాలనీలో నుంచి హఠాత్తుగా రోడ్డుపైకి వచ్చిన నీటి క్యాన్లు సరఫరా చేసే ఆటో వీరి బైకును ఢీకొట్టింది. బైక్ పైనుంచి కిందపడటంతో దయాకర్, సుదర్శన్‌లకు తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది నాగేశ్వరమ్మ క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేసి చిలకలూరిపేట ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

బస్ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుడి కుటుంబానికి చెక్కు అందజేస్తున్న కృష్ణచైతన్య

అద్దంకి రూరల్: విధి నిర్వహణలో గుండెపోటు వచ్చి మృతి చెందే చివరి సమయంలో కూడా విద్యార్థుల ప్రాణాలు కాపాడిన శ్రీచైతన్య పాఠశాల బస్‌డ్రైవర్ గుర్రాల ఏడుకొండలు కుటుంబానికి పాఠశాల యాజమాన్యం రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కృష్ణచైతన్య చేతుల మీదుగా మృతుని కుటుంబానికి మంగళవారం రూ. 3.52 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రవీంద్రబాబు, ఎజీయం అంజయ్య, ఆర్ అనిల్ కుమార్, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ అంజూమ్, శ్రీహరిడీన్ కోటయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



పార్కులో పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరణం

- ఎమ్మెల్యే కరణం

చీరాల: మున్సిపాలిటీ వార్డుల్లో చేస్తున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపాలిటీలోని ఓవీటీ, హైస్కూల్ వెనుక ఉన్న పార్కులో చేస్తున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలానే పట్టణంలోని పలు వార్డుల్లో చేస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు అందించారు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని పనులను వేగవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, డీఈ ఐసయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు కీర్తి వెంకటరావు, చీమకుర్తి బాలకృష్ణ, గంటూరు ప్రభాకరరావు, కె.యానాదిరావు, నాయకులు గోలి గంగాధర్, ఏఈ రవి ఉన్నారు.

జగనన్నతోనే పేదల అభ్యున్నతి



మహిళలకు కరపత్రం అందిసున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

- నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

వేటపాలెం: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తోనే పేదల అభ్యున్నతి సాధ్యమని చీరాల వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం పందిళ్లపల్లి సచివాలయం-2 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు పూలతో వెంకటేష్‌కి స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. స్థానికులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలువురు గ్రామస్తులు సమస్యలు ఇన్‌చార్జి దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న జగనన్నను మరోసారి సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, ఆర్‌బీకే చైర్మన్ పీ శ్రీనివాసరావు, కావూరి రమణారెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జిలు లేళ్ల శ్రీధర్, బుర్ల సాంబశివరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రొండా భరత్, ఆవుల అశోక్, సాదు రాఘవ, పృథ్వీ చంద్రమోహన్, చెరుకూరి పల్నాయుడు, పిట్టు హనుమంతరెడ్డి, మలయ్య, సజ్జా చంద్రశేఖర్, దంతం మంతు, కట్టా జార్జి స్యామ్యేలు, కంచి సాంబిరెడ్డి, పిన్నపు రెడ్డి శ్రీనివాసరెడ్డి, బట్ట కోటేశ్వరరావు, జిబుల్లా, నంగు రామిరెడ్డి, మద్దులూరి సీతామహాలక్ష్మి, కొండపల్లి పుల్లయ్య పాల్గొన్నారు.

ప్రతి పాఠశాలలో లైబ్రరీ అవసరం

అద్దంకి రూరల్: ప్రతి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని గ్రంథాలయ ఉద్యమ పాద యాత్రికుడు మంచికంటి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఈనెల 15వ తేదీన ఒంగోలు నుంచి ప్రారంభమైన గ్రంథాలయ ఉద్యమ పాదయాత్ర మంగళవారం అద్దంకికి చేరుకుని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గ్రంథాలయాన్ని చేరుకున్నారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ సుబ్బారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, గాదేపల్లి దివాకరదత్తు, సీహెచ్ సుగుణరావు, డీవీయం సత్యనారాయణ, నిమ్మరాజు నాగేశ్వరరావు, ఊటుకూరి కృష్ణ సుబాస్, అనిలకుమారసూరి, యు. దేవపాలన, మన్నం త్రిమూర్తులు, అద్దంకి లెవీ ప్రసాద్, చిన్ని మురళీకృష్ణ, పీసీహెచ్ కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గ్రంథాలయ ఉద్యమ పాద యాత్రికుడు వెంకటేశ్వరరెడ్డి

భావన్నారాయణుడి గ్రామోత్సవం



హనుద్వాహనంపై భావన్నారాయణుడి గ్రామోత్సవం

చినగంజాం: స్థానిక భావన్నారాయణ స్వామి ఆలయం 16వ వార్షికోత్సవం పురస్కరించుకొని మూడో రోజు హనుద్వాహనంపై భావన్నారాయణ స్వామి గ్రామోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం స్వామి వారికి విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. సాయంత్రం భావన్నారాయణుడి హనుమద్వాహనంపై అలంకరించి చినగంజాం గ్రామ వీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శివనారాయణ, రామానుజంతో పాటు సేవాదళ సభ్యుడు జీ పిచ్చయ్య పాల్గొన్నారు.



అద్దంకి కౌమారీదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరీ అమ్మవారు



జాగర్లమూడిలో ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు



మార్టూరులో పాండురంగస్వామి ఆలయంలో..



నూతలపాడులో అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు



వేటపాలెంలో కాత్యాయనిదేవిగా కన్యకా పరమేశ్వరి



చెన్నుపల్లిలో అన్నపూర్ణాదేవిగా పార్వతీదేవి..



రావినూతలలో గాయత్రీదేవి అలంకారంలో..

అన్నపూర్ణాదేవి.. పాహిమాం

సాక్షి నెట్‌వర్క్: దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా మంగళవారం మూడోరోజు పలు దేవాలయాల్లో అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.



కారంచేడులో అన్నపూర్ణాదేవి అలంకరణలో దుర్గమ్మతల్లి



చినగంజాంలో అన్నపూర్ణదేవి అలంకారంలో..